నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644

సంచిక : 228 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 03-12-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**
**ఆటవెలది**

వాదులాట పెరుగు వాదించుకొన్నచో
చర్చచేసుకొనిన సద్దుమణుగు
కలిసియున్నతోడ కలుగుసుఖమెపుడు
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.





# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

**గ్రామాల్లో మంచి సర్పంచ్‌నే ఎన్నుకోండి**

- తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది ఇక్కడే
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ యూనివర్సిటీ
- మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి
- కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన

**కొత్తగూడెం, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వలంచోలనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో -మిగతా 2 లో





# పార్లమెంటులో సర్ ఆందోళనలు

- ఉభయసభల్లో చర్చకు పట్టు
- గందరగోళం మధ్య లోక్‌సభ నేటికి వాయిదా

**న్యూఢిల్లీ,**

ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. ఓట్ చోరీ, గద్ది చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. లోక్‌సభ ను కంట్రోల్ పెట్టేందుకు స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో స్పీకర్ ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభ మైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. గందరగోళం కొనసాగింది. దాంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు. అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు.



# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

- లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్
- సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు -మిగతా 2 లో




# త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

- అవసరమైతే మూడు షిఫ్టుల్లో పనులు చేయండి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు
- వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

**హైదరాబాద్,**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదిక వద్ద పనులు చురుకుగా సాగాలని, అవసరమైతే మూడు షిఫ్టుల్లో పనులు చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. . మరికొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. పలు దేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమ్మిట్ వేదిక వద్ద నుంచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని -మిగతా 2 లో



# చరిత్ర సృష్టించిన భారత్..


- ఎస్కేప్ సిస్టమ్ హై-స్పీడ్ టెస్ట్‌ని విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీవో..!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**


దేశీయ రక్షణ సాంకేతికతలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకుంది. భారతక్ష రక్షణ పరిశోధనా సంస్థ యుద్ధవిమాన పైలట్ ఎస్కేప్ సిస్టమ్‌కు సంబంధించిన హై-స్పీడ్ రాకెట్-స్లెడ్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ విషయాన్ని మంగళవారం రక్షణ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని ప్రకటించింది. ఈ పరీక్ష స్వదేశీ యుద్ధవిమాన రక్షణ సాంకేతికతలో ఒక పెద్ద అడుగుగా భావిస్తున్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ 'ఎక్స్' పోస్ట్‌లో టెస్ట్‌కు సంబంధించిన వీడియోను షేర్ చేసింది.ఈ టెస్ట్ చండీగఢ్‌లోని టెర్మినల్ -మిగతా 2 లో


# ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు

- అందకు అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు
- విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గేలా ఎంవోయూలు
- గత ప్రభుత్వం తీరుతో 9వేల కోట్ల భారం
- విద్యుత్ పొందుపుపై ప్రజల్లో అవగాహన
- విద్యుత్ ఉత్పత్తి, పంపిణీపై సీఎం చంద్రబాబు సమీక్ష




10 లో





# సోషల్ మీడియా మాటున పెరుగుతున్న చీకటి వ్యాపారం




- "ఫ్రెండ్‌షిప్ పేరుతో మోసం.. మహిళలు -యువతపై వేట"
- "స్మార్ట్‌ఫోన్లలో దాక్కున్న సెక్స్ ట్రాప్!"
- "ఒంటరితనాన్ని లాభంగా మార్చుకున్న డేటింగ్ యాప్‌లు"
- "16 నుంచి 60 ఏళ్ల వరకు లక్ష్యంగా.. సోషల్ మీడియా మాటున పెరుగుతున్న వ్యభిచార జాలం"
- "నీలగిరి ఎక్స్‌ప్రెస్ ఇన్వెస్టిగేషన్‌లో బయటపడిన చీకటి వాస్తవాలు"

( సబ్ ఎడిటర్ అలేటి నవీన్ )

**హైదరాబాద్ డిసెంబర్ 02 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

: కాలేజ్ లవ్ స్టోరీస్ చూశాం, సోషల్ మీడియా క్రైమ్ స్టోరీలు కూడా విన్నాం. ఇప్పుడు వాటికంటే మించిన డర్టీ స్టోరీస్ గురించి మాట్లాడుకుందాం. డేటింగ్ పేరుతో మన స్మార్ట్‌ఫోన్లలో అందుబాటులో ఉన్న ఆప్స్ జనాలకు సాపంగా మారుతున్నాయి. చాటింగ్‌తో మొదలై చట్టవిరుద్ధ సంబంధాల వరకు దారి తీస్తున్నాయి. "సింగిల్ రెడీ టు మింగిల్" అనుకున్నారు కానీ ఇక్కడ జీవితాలే కూలిపోయే పరిస్థితి. మా నీలగిరి ఎక్స్ ప్రెస్ ఇన్వెస్టిగేషన్‌లో బయటపడిన దారుణాలు అన్నీ నీకావు. ఒక వైపు ఒంటరితనం, -మిగతా 2 లో





# కేసులకు భయపడేది లేదు

**రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం**

**సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం**

- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పీసీసీ సమావేశంలో సీఎం రేవంత్ కీలక ప్రసంగం

**హైదరాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో -మిగతా 2 లో




# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

మొదటి తరువాయి


ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్ల ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా..ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం,రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సోషల్ మీడియా మాటున పెరుగుతున్న చీకటి వ్యాపారం




మొదటి తరువాయి

మరో వైపు పేదరికం ఈ రెండింటినీ ఆశ్రయంగా చేసుకుని సోకాల్డ్ డేటింగ్ ఆప్స్ విష బీజాలను నాటుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా ఆప్స్‌లోనే ఇవి బలంగా విస్తరిస్తున్నాయి. పదహారేళ్ల నుంచి అరవై ఏళ్ల వరకు ఉన్న వారిని 'ఫ్రెండ్షిప్' పేరుతో టార్గెట్ చేసి ఉచ్చిలోకి లాగుతున్నాయి. చివరికి జరిగేది అంతా చట్టవిరుద్ధదే. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే రెండు రీల్స్ చూసేలోపే వచ్చే అడ్స్ యువకులు, ఒంటరిగా ఉన్న పురుషులు, మహిళలు, కాలేజ్ విద్యార్థినులు అందరినీ ట్రాప్‌లో పడేస్తున్నాయి. ఇది ఫ్రెండ్షిప్, చాటింగ్ వరకే ఆగకుండా మరింత దారి తీస్తోంది. "అప్ డౌన్‌లోడ్ చేసుకోండి, నమ్మకమైన వ్యక్తితో ఇష్టం వచ్చినంతసేపు మాట్లాడండి" అంటూ మహిళల జీవితాలను ఆగం చేస్తున్నాయి ఈ డేటింగ్ ఆప్స్. చిన్న చిన్న అవసరాలకు డబ్బులు సంపాదించొచ్చని చెప్పి మధ్యతరగతి గృహిణులను కూడా ట్రాప్ చేస్తున్నాయి. వారి అవసరాలను ఉపయోగించుకుని, చివరకు న్యూడ్ వీడియోలు, హొటల్ రూమ్స్ వరకు వెళ్లేలా ప్రయత్నిస్తున్నాయి కొన్నీ ఆప్స్. పదహారేళ్ల యువతుల నుంచి అరవై ఏళ్ల మహిళల వరకు అనేక మంది ఈ ఆప్స్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. భర్తకు తెలియకుండా టైమ్‌పాస్ కోసం కొందరు, భర్తతో విడిపోయి జీవనాధారానికి ఇంకొందరు ఇలా చాలా మంది ఈ ఆప్స్‌లో జాయిన్ అయి కుటుంబాలకు తెలియకుండా అన్యాయ పరిస్థితుల్లో పడుతున్నారు. వ్యభిచారాన్ని సోషల్




మీడియాలో పరోక్షంగా ప్రమోట్ చేస్తూ, యాప్ నిర్వాహకులు మిలియనీర్లుగా మారుతున్నారు. డేటింగ్ యాప్‌ల సంస్కృతి పట్టణాలకే పరిమితమై ఉండకుండా పల్లెల వరకు పాకింది. అసలు డేటింగ్ యాప్‌లు అంటే ఏంటి? ఇవి మొత్తం దిగుమతి (ఇంపోర్టెడ్) సంస్కృతి. టిండర్ గురించి అందరూ విన్నవారే. దాని నుంచి పుట్టిన 'విషపుత్రికలు' ఇవే డేటింగ్ యాప్‌లు. అసహ్యకరమైన ఆన్‌లైన్ మార్కెట్లుగా మారి యువకులు, మహిళలను సెక్స్ మత్తులోకి నెట్టేస్తున్నాయి. "స్నేహం కోసం రండి" అని పిలిచి అసలైన దందా మాత్రం అస్లీలదే. కొన్ని యాప్‌లలో మన ఫోటోలతో ప్రొఫైల్ సృష్టించొచ్చు. మరికొన్నింటిలో అంతా సీక్రెట్ పేరు, ఫోటో కనిపించదు. కానీ వీడియో కాల్స్‌లో మాత్రం అంతా బయటపడుతుంది. భారత్‌లో డేటింగ్ యాప్‌లకు ప్రత్యేకమైన లీగల్ అనుమతులు లేవు. కొన్ని యాప్‌లు ఐటీ యాక్ట్ నిబంధనల ప్రకారం పనిచేయాలి కానీ అవి కూడా తమకు నచ్చినట్టు మలుచుకుంటున్నాయి. ఆడవాళ్లను అంగడి సరుకుల్లా చూపించి మన సంస్కృతికే మచ్చతేస్తున్నాయి. సోషల్ మీడియా ఆప్స్‌లో కంటెంట్‌కు కాస్త పరిమితులు ఉంటాయి. కానీ ఈ డేటింగ్ యాప్‌లలో అవి లేవు. కొందరు పర్సనల్ నంబర్లు తీసుకుని న్యూడ్ కాల్స్ చేస్తున్నారు. ఇంకొందరు డైరెక్ట్‌గా హొటల్ రూమ్స్‌లో కలుస్తున్నారు. ఇవే బహిరంగంగా వ్యభిచారానికి బాటలు వేస్తున్నాయి. వీక్ మైండ్‌సెట్‌తో, ఒంటరితనంతో బాధపడేవారు ఈ ఆప్స్ బారిన పడి లోతైన సమస్యల్లో కూరుకుపోతున్నారు. కొందరు ఈ ఆప్స్‌ని ఉపయోగించి డబ్బులు కూడా సంపాదిస్తున్నారు. అసహ్యతకరమైన పోస్టులు, హావభావాలు, నృత్యాలు పెట్టి మిలియన్ల ఫాలోవర్లను సంపాదించి, అడ్స్ ద్వారా ఆదాయం పొందుతున్నారు. దీనిని "ఈజీ ఇన్‌కమ్"గా భావించి చాలా మంది బలైపోతున్నారు. తాత్కాలిక సంపాదన కోసం పరిగెడుతూ, దీర్ఘకాలంలో వ్యక్తిగత జీవితం, మానసిక ఆరోగ్యం ఎంత ప్రభావితం అవుతుందో మర్చిపోతున్నారు. యాప్ ఓపెన్ చేసిన వెంటనే మన డేటా మొత్తం అడుగుతుంది. నంబర్‌తో రిజిస్టర్ అయ్యాక అమ్మాయిల పేర్లతో ప్రొఫైల్‌లు కనిపిస్తాయి. వారితో చాటింగ్, ఆడియో, వీడియో కాల్స్ ు ఇక్కడే అసలు దందా మొదలవుతుంది. ఒక్కో కాల్‌కు నిమిషానికి పదిరూపాయలు వసూలు చేస్తాయి. ఇలా వందల రూపాయలు ప్రతిరోజూ ఖర్చు చేస్తూ అలవాటు పడిపోతున్నారు. సెక్స్ చాటింగ్, న్యూడ్ కాల్స్ ఇలా అవతలి వారు రెచ్చగొట్టడం వల్ల యూజర్లు బానిసలుగా మారుతున్నారు. స్ట్రెస్ రిలీఫ్ పేరుతో ప్రారంభించినవి డిప్రెషన్ లోకి నెడుతున్నాయి. ఎవరైనా ఎమోషనల్‌గా వల్నరబుల్ గా ఉంటే, వాళ్లు చెప్పింది ఏదైనా చేయడానికి రెడీ అవుతున్నారు. వారు డబ్బు అడిగినా, ఎక్స్‌ప్లోయిట్ చేసినా సహించే పరిస్థితులు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో సెక్సువల్ రిలేషన్‌షిప్స్‌కూ దారి తీస్తున్నాయి. ఫోన్‌లో చెప్పిన విషయాలు, పంపిన ఫోటోలు, వీడియోలు క్యాప్చర్ చేసి బ్లాక్‌మెయిల్ చేసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి.

# కేసులకు భయపడేది లేదు

మొదటి తరువాయి

విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ – 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు.

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

మొదటి తరువాయి



ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# చరిత్ర సృష్టించిన భారత్..

మొదటి తరువాయి



బాలిస్టిక్ రీసెర్చ్ లాబొరేటరీ లో ఉన్న రైల్-ట్రాక్ రాకెట్ స్లెడ్ ఫెసిలిటీలో గంటకు 800 కిలోమీటర్ల వేగంతో నిర్వహించింది. ఈ విజయంతో పైలట్ ఎజెక్షన్ సిస్టమ్‌ను పూర్తిగా పరీక్షించగలిగే సామర్థ్యం ఉన్న దేశాల జాబితాలో భారత్ కూడా చేరింది. మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం.. డీఆర్డీవో అభివృద్ధి చేసిన ఈ ఎస్కేప్ సిస్టమ్‌ను నియంత్రిత వేగంతో పరీక్షించారు. కానోపీ సెవెరెన్స్ , ఎజెక్షన్ సీక్వెన్స్, ఎయిర్‌క్రూ రికవరీ ప్రక్రియ వంటి అన్ని దశలు విజయవంతమయయాయి. ఈ టెస్ట్‌ను ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ , హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించాయి. డైనమిక్ ఎజెక్షన్ టెస్టులు చాలా క్లిష్టమైనవి, స్టాటిక్ పరీక్షలకంటే నమ్మదగినవి.ఈ పరీక్షలో ఎల్‌సీఏ యుద్ధవిమానం ముందు భాగాన్ని ప్రత్యేకంగా రూపొందించిన డ్యూయల్ స్లెడ్‌కు అమర్చి, పలు రాకెట్ మోటార్స్‌ని దశలవారీ ఇగ్నిషన్ ద్వారా నియంత్రిత వేగంతో ముందుకు దూసుకెళ్లేలా చేశారు. ప్రత్యేకంగా రూపొందించిన మానవాకార డమ్మీ సహాయంతో పైలట్‌కు వచ్చే లోడ్స్, మోమెంట్లు, యాక్సిలరేషన్ వంటి కీలక డేటాను నమోదు చేశారు. మొత్తం పరీక్షను హై-స్పీడ్ కెమెరాలతో రికార్డ్ చేశారు. ఈ పరీక్షను భారత వాయుసేన , వైమానిక వైద్య, ధ్రువీకరణ సంస్థల అధికారులు ప్రత్యక్షంగా వీక్షించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ విజయంపై డీఆర్డీవో, ఐఏఎఫ్, ఏడీఏ, హెచ్ఏఎల్‌తో పాటు రక్షణ రంగ సంస్థలను అభినందించారు. స్వదేశీ రక్షణ సాంకేతికను బలోపేతం చేయడంలో ముందడుగని పేర్కొన్నారు.

# త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

మొదటి తరువాయి



ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. అందుకోసం డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష

## వెంకట్రావుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా దుగ్యాల శ్యామ్ రావు నామినేషన్



**పెద్దపల్లి, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా దుగ్యాల శ్యామ్ రావు ప్రజాబలంతో ర్యాలీగా ప్రజల మధ్యలో కాలినడకతో వెళుతూ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజలే నా కుటుంబం, ప్రజాసేవకే నా జీవితం. ఎవరికైనా ఆపద వచ్చినా అన్నివేళలా మీకు అండగా ఉంటాను. రాజ్యాధికార స్వార్థం లేకుండా ప్రజలే నా దేవుళ్లు, ప్రజాసేవే నా ధ్యేయం" అని పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను తన కుటుంబం సమస్యలుగా భావించి, ఆర్థికంగా కూడా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకంతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు అవునన్నా కాదన్నా తప్పకుండా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని దుగ్యాల శ్యామ్ రావు స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రజాసేవకుడిగా ముందుకు సాగుతానని ఆయన హామీ ఇచ్చారు.

## అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ గాంధీభవన్‌లో ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో పాల్గొన్నారు




**అచ్చంపేట, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని డిసిసి అధ్యక్షుల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించబడినట్లు సమావేశంలో పేర్కొన్నారు. నూతనంగా నియమించబడిన డిసిసి అధ్యక్షులతో కలిసి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే విధానంపై జిల్లా అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి కమిటీ సభ్యులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బిజెపి నాయకుల వినతి పత్రం



**హుస్నాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి హుస్నాబాద్ పర్యటన సందర్భంగా హుస్నాబాద్ ప్రజలను కరీంనగర్‌లో కలుపుతానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి, ప్రజల ఆకాంక్షలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, ఎస్టి మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్ నాయక్, మాజీ అధ్యక్షులు గుత్తికొండ విద్యాసాగర్, వెల్దండ రాజేంద్రప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి తగరం లక్ష్మణ్, సీనియర్ నాయకులు పోలోజు రవీందర్, బాలరాజు ఉన్నారు. వినతి పత్రంపై సంతకాలు చేసిన వారిలో స్ఫూర్తి స్వచ్ఛంద అధ్యక్షుడు పందిళ్ళ శంకర్, వడ్డేపల్లి మల్లేశం ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

### రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి




**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "నేను తప్పక ఓటు వేస్తాను, మీరు కూడ ఓటు వేయండి! కాని డబ్బుకు ప్రలోభపడి కాదు మీ ఓటే ఒక ప్రశ్నించే గొంతుగా కావాలి!" అనే నినాదంతో రూపొందించిన వాల్ పోస్టర్‌ను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయితీగల నాయకుడిని ఎన్నుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ పటేల్, ఉపాధ్యక్షుడు కొండకింది వేణుగోపాల్ శర్మ, కోశాధికారి తోడుపునూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో గీతా జయంతి ఉత్సవాలు




**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

స్థానిక రెయిన్‌బో పాఠశాలలో గీతా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సముద్రాల వేణుగోపాల్, తెలంగాణ శ్రీనివాసుల వ్యవస్థాపకులు వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఇజ్జగిరి శ్రీనివాస్ హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. అపర్ణ, కరస్పాండెంట్ ఆర్. నరేష్ కుమార్, ఉపాధ్యాయుల బృందం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను పఠించి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమం ద్వారా గీతా జయంతి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

# కరీంనగర్ రూరల్ పోలీస్ అవగాహన సదస్సులు



**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో నగునూరు, జూబ్లీ నగర్ గ్రామాల్లో అవగాహన సమావేశాలు జరిగాయి. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి సహకరించాలని, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమావళిని తప్పకుండా పాటించాలని, ఉల్లంఘన జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# కరీంనగర్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని డిసెంబర్ 3వ తేదీ ఉదయం 10 గంటలకు రేకుర్తి ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో వేడుకలు జరగనున్నాయి. దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న దివ్యాంగ ఉద్యోగులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ట్రినిటీ విద్యార్థుల ప్రతిభ




**పెద్దపల్లి, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: అదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడలో నవంబర్ 28, 29, 30 తేదీల్లో జరిగిన తెలంగాణ సాఫ్ట్‌బాల్ సీనియర్ అసోసియేషన్ మీట్‌లో పెద్దపల్లి జిల్లా తరఫున 14 మంది ట్రినిటీ CBSE విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పెద్దపల్లి సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ బసబోయిన వాసుదేవ్ ఎంపిక చేసిన విద్యార్థులు: కౌశిక్, అక్షయ్ కీర్తన్, సాయిరాం, సాత్విక్, శ్రీనాకుల్, శ్రీరామ్, రాజు కుమార్, నితీష్ వర్మ, హర్షిక్, విష్ణువర్ధన్, సంకేత్, హర్షవర్ధన్, అవినాష్, రాంచరణ్. వీరిని ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ సబర్ ముఖర్జీ, వైస్ ప్రిన్సిపాల్ రాహుల్ పర్మర్, పీటీలు అజయ్, మౌనిక మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ విజయంతో ట్రినిటీ విద్యార్థులు జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను చాటుతూ గర్వకారణంగా నిలిచారు.

## పాలకుర్తి మండలంలో ముగిసిన నామినేషన్ల పర్వం



**పాలకుర్తి, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో నామినేషన్ల పర్వం మంగళవారం ముగిసింది. చివరి రోజు కావడంతో మండలంలోని ఏడు కేంద్రాలు పోటీ అభ్యర్థులతో కిక్కిరిసిపోయాయి. అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ కేంద్రాలకు తరలివచ్చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బసంతనగర్ పోలీసులు 500 మీటర్ల దూరం వరకు మాత్రమే అనుమతించి, అభ్యర్థులు మరియు వారి ప్రతినిధులను తప్ప ఇతరులను లోపలికి అనుమతించలేదు. ఈ ఎన్నికలను కొందరు మాజీ సర్పంచులు హ్యాట్రిక్ విజయంగా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా, కొత్తగా నామినేషన్ వేసిన వారు నూతన ఉత్సాహంతో ఈసారి విజయం సాధించాలని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోటాపోటీగా సాగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజల దృష్టి అభ్యర్థులపై కేంద్రీకృతమవుతోంది.

## అరెపల్లి వాగులో శ్మశానవాటిక నిర్మాణంపై ఆందోళన




**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అరెపల్లి వాగులో శ్మశానవాటిక నిర్మాణాన్ని మరో ప్రాంతానికి మార్చాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోమటి రెడ్డి తేజ్ దీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ వాగు ఒర్రెలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వాగులో నిర్మాణం వల్ల ప్రజలకు ఉపయోగం ఉండదని, ఒక్క వర్షం పడితే నీటి ప్రవాహంతో శ్మశానవాటిక కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ నుండి రూ.49.50 లక్షలు కేటాయించిన నిధులు వృథా కాకుండా చూడాలని కోరారు. ఆరెపల్లి గ్రామంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని, అవసరమైతే రైతులు రహదారి కోసం భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. శ్మశానవాటికను వాగులో కాకుండా ఆ స్థలంలో నిర్మించాలని డిమాండ్ చేశారు. లేకపోతే నగరపాలక సంస్థ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# కరీంనగర్‌లో బీసీ యువజన సంఘం కొత్త అధ్యక్షుడిగా మదాసు సంజీవ్ నియామకం

**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా మదాసు సంజీవ్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని స్థానిక మనకమ్మతోటలోని బీసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు అధ్యక్షత వహించగా, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు శ్యామ్ కురుమ ఆదేశాల మేరకు మదాసు సంజీవ్‌ను జిల్లా



అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామాల వారీగా కమిటీలను ఏర్పాటు చేయాలని, బీసీ కార్పొరేషన్ పునరుద్ధరించి బీసీలకు రుణాలు అందించేలా కృషి చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో బీసీ యువకులను అధిక సంఖ్యలో పోటీలో నిలిపి గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గికురు రవీందర్, వరాల జ్యోతి, మాచర్ల అంజయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి పర్శరామ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, ఎడ్ల సురేందర్, మంతెన కిరణ్, వంగల రవి గోపాల్, బండారి మల్లయ్య, పెంట శ్రీనివాస్, బోనాల మల్లికార్జున్, కాయితోజు బ్రహ్మాచారి, కుసుంబ ఆదర్శ, పోకల విజయ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ కార్పొరేషన్ ముందు మున్సిపల్ కార్మికుల ధర్నా



**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఆఫీస్ ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. రెండో పిఆర్సి ప్రకటించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని, కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. కార్మికులకు ఇన్సూరెన్స్, ఈఎస్ఐ హాస్పిటల్, అవసరమైన పనిముట్లు, బట్టలు, షూలు, రెయిన్‌కోట్లు, స్వెటర్లు అందించాలని యూనియన్ నాయకులు తెలిపారు. కార్మికుడు మరణిస్తే అంత్యక్రియల ఖర్చులకు 30 వేల రూపాయలు ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు వచ్చిన డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్ వినతిపత్రం స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో 200 మంది కార్మికులు పాల్గొన్నారు

# కరీంనగర్‌లో బాలోత్సవ్ పిల్లల పండుగ




**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో బాలోత్సవ్ పిల్లల పండుగ 2025 జాతీయస్థాయి పురస్కారాల ప్రధానోత్సవం కరీంనగర్ కళాభారతి లో జరిగింది. నాట్య విజ్ఞాన్ డాక్టర్ కళా అశోక్ లాస్య నిర్వహించిన ఈ వేడుకకు వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ సౌగాని కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ రాధాకృష్ణ రెడ్డి అధ్యక్షత వహించగా, అనుమల్లా రాజరెడ్డి జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళలు ప్రజలను ఉత్తేజపరచడంలో కీలకమని, ఈ వేదిక ద్వారా అనేక కళాకారులు సినిమా, టీవీ రంగాల్లో ఎదిగారని, మరెందరో ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాతీయస్థాయి డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డులు, పిల్లలకు బాలరత్న అవార్డులు, అతిథులకు నంది అవార్డులు ప్రదానం చేశారు. నాట్య గురువులు, కొరియోగ్రాఫర్లు, గాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# కరీంనగర్‌లో జిల్లా కలెక్టర్‌కు టీఎన్జీవో సన్మానం



**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రజాసేవ, పరిపాలనలో వినూత్న కార్యక్రమాలతో విశిష్ట కృషి చేసినందుకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న సందర్భంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో నాయకులు మాట్లాడుతూ పేదలు, అనాథలు, బలహీన వర్గాల కోసం కలెక్టర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని, అనాథ బాలికకు వివాహం నిర్వహించడం మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందని అన్నారు. "శుక్రవారం సభ" కార్యక్రమం మహిళల అభ్యున్నతికి దోహదం చేస్తోందని, ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా వేలాది మందికి ఉచిత వైద్య పరీక్షలు చేయించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థులకు మళ్లీ బడిబాట పట్టించే మార్గదర్శక కార్యక్రమాలు చేపట్టడం, బధిర విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకోవడానికి స్వయంగా సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడం వంటి సేవలు కలెక్టర్‌ను ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదింపజేశాయని అన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీ మహాశక్తి దేవాలయంలో డిసెంబర్ 6వ తేదీ శనివారం సాయంత్రం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం వైభవంగా జరగనుంది. కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ు మహిమాన్విత దివ్యక్షేత్రంలో ఈ వేడుక జరగనుంది. శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో నిర్వహించే ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. పడిపూజ అనంతరం స్వాములకు అల్పాహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# కరీంనగర్‌లో మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య కేంద్రం




**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. వారధి సొసైటీ సహకారంతో మున్సిపల్ కార్యాలయంలో పిపీఈ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులు తప్పనిసరిగా పిపీఈ కిట్లను ఉపయోగించాలని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా కల్పించామని, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకునేలా వైద్య కేంద్రంలో వైద్యుడు, మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి కార్మికునికి బీమా, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహినుద్దీన్, వేణుమాధవ్, మెడికల్ ఆఫీసర్ సుమన్, వారధి సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో పిసిసి కార్యవర్గ సమావేశం



**హైదరాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన పిసిసి కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతనంగా నియమితులైన డిసిసి అధ్యక్షులకు దిశానిర్దేశం చేస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీను, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఆషా డే కార్యక్రమం



**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మోతాజ్ ఖానా పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరిగిన ఆషా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు పిఓ ఎన్సిడి డాక్టర్ ఉమాశ్రీ, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ ఆశా కార్యకర్తల పనితీరును సమీక్షించి, 30 ఏళ్లు పైబడిన వారందరికీ రక్తపోటు, షుగర్ పరీక్షలు చేసి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను వినియోగించుకోవాలని సూచించారు. గృహ సందర్శనల ద్వారా నవజాత శిశు సంరక్షణ, చిన్నపిల్లల పోషకాహారం పై తల్లులకు కౌన్సిలింగ్ చేయాలని, ఆరోగ్య మహిళా క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి జిల్లా పునరావాస కేంద్రానికి పంపించేందుకు ఆర్‌బిఎస్‌కే, 102 వాహనాలను వినియోగించుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడలో బిజెపిలో చేరికలు

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వేములవాడ నియోజకవర్గం వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్, ఎర్రం మధు ఆధ్వర్యంలో అనుపురం గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎదురుగట్ల విష్ణు సమక్షంలో దాదాపు 50 మంది మహిళలు, యువతీ యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర దళిత మోర్చా ప్రధాన






కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, గోపు బాలరాజు హాజరయ్యారు. బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
బుధవారం 03 డిసెంబర్ 2025

# కరీంనగర్ కవులకు హరిదా రచయితల సంఘం పురస్కారం





**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్‌కు చెందిన ప్రముఖ కవులు సబ్బని లక్ష్మీనారాయణ, అన్నవరం దేవేందర్‌లకు నిజామాబాద్ హరిదా రచయితల సంఘం వారి కవితా పురస్కారం లభించింది. ఈ అవార్డును డిసెంబర్ 4న నిజామాబాద్‌లో జరగనున్న హరిదా సరస్వతీరాజ్ సాహిత్యోత్సవంలో ప్రమానం చేయనున్నారు. తెలంగాణ భాషలో రాసిన కవిత్వానికి ఈ పురస్కారం ఇవ్వబడుతోంది. నగదు బహుమతి వెయ్యి రూపాయలతో పాటు సత్కారం కూడా ఉంటుంది. ఇద్దరు కవులకు ఈ గౌరవం లభించడం పట్ల కరీంనగర్ సాహితీ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశాయి.

# కరీంనగర్‌లో నోడల్ అధికారులకు సూచనలు




**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పోలింగ్ వరకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరగాలని, అవసరమైన అన్ని మెటీరియల్స్ సిద్ధంగా ఉండాలని అన్నారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో జరిగే మూడు విడతల పోలింగ్ దృష్ట్యా పిఓలు, ఏపిఓలు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ ఇవ్వాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం వంటి అంశాలపై సమీక్ష జరిగింది. ఎక్కడా అలసత్వానికి తావివ్వకుండా, ఎన్నికల నియమాలను క్షుణ్ణంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.
సమావేశంలో డిఆర్‌ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ మున్సిపాలిటీపై మంత్రి సమీక్ష




**హుస్నాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ మున్సిపాలిటీని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్లు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. పెండింగ్ పనుల ఆలస్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీసీ రోడ్ల పనులు డిసెంబర్ 31లోపు, ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనులు మార్చి 31లోపు పూర్తి చేయాలని గడువులు విధించారు. పట్టణంలో ఖాళీ ప్రదేశాల్లో పూల మొక్కలు నాటాలని, చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్, పల్లె చెరువు బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాలు వచ్చినప్పటికీ పట్టణం ముంపుకు గురికాకుండా తీసుకున్న చర్యలపై సిబ్బందిని అభినందించారు. త్వరలోనే హుస్నాబాద్ మున్సిపాలిటీకి రింగ్ రోడ్డు మంజూరు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో జాగృతిలో చేరికలు



**చొప్పదండి, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చొప్పదండి మండలంలో జాగృతిలో కొత్తగా పలువురు నాయకులు చేరారు. మండల ఇంచార్జ్ రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మమత రెడ్డి, రాంచంద్రారెడ్డి, మేకల అరుణ్, గోగులకొండ మధు, గోగులకొండ మహేందర్, గొల్లపల్లి రమేష్, బోడ రాకేష్ రెడ్డి తదితరులు జాగృతిలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో జాగృతి బలోపేతం వేగంగా జరుగుతోందని, త్వరలోనే అన్ని స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత ఇరవై సంవత్సరాలుగా జాగృతి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. కవిత చేపట్టిన జనం బాట కార్యక్రమం అనంతరం ప్రజల సమస్యల పరిష్కార వేదికగా జాగృతి మరింత బలపడుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పిట్టల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో నామినేషన్ ప్రక్రియపై కలెక్టర్ పరిశీలన



**సిద్ధిపేట, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి మంగళవారం చిన్నకోడూర్ మండలం రామంచ క్లస్టర్, నారాయణరావుపేట మండలం మల్యాల క్లస్టర్, సిద్ధిపేట రూరల్ మండలం పుల్లూరు, మచాపూర్ క్లస్టర్‌లలో నామినేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామంచ, గంగాపూర్, మల్యాల, గుర్లాగొంది, పుల్లూరు, పెద్దలింగారెడ్డి పల్లి, బండచేర్లపల్లి, మాచపూర్, చింతమడక, సీతారాంపల్లి గ్రామాల్లో నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నామినేషన్ చివరి రోజు సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను లోనికి అనుమతించాలని, ఆ తర్వాత వచ్చిన వారిని అనుమతించరాదని అర్‌ఓలకు సూచించారు. మల్యాల, మచాపూర్ క్లస్టర్‌లలో ఎక్కువ మంది అభ్యర్థులు లైన్‌లో నిరీక్షించడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భంలో, రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి నామినేషన్ పత్రాలు స్వీకరించాలని ఆదేశించారు. అన్ని నామినేషన్ పత్రాలు స్వీకరించి, టి-పోల్‌లో అప్లోడ్ చేసిన తర్వాతే అధికారులు వెళ్లాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పెద్దపల్లి ఎయిర్‌పోర్ట్‌పై ఒత్తిడి పెంచుతున్న ఎంపీ వంశీకృష్ణ

**పెద్దపల్లి, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
న్యూ ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తుతున్నారు. ఎస్.ఐ.ఆర్ వంటి కీలక అంశాలపై నిరంతరం ఆందోళనలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అపోజిషన్ పార్టీలకు మాట్లాడే అవకాశాన్ని నిరోధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శిస్తూ, ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి పూర్తి అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. పెద్దపల్లి ప్రజల ప్రధాన డిమాండ్ అయిన కొత్త ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై కేంద్రంపై ఒత్తిడి కొనసాగిస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడును పలుమార్లు కలిసి ఆమోదం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ. 50 లక్షలు పంపిందని గుర్తుచేశారు. త్వరలో ఫీజిబిలిటీ స్టడీ పూర్తవటం ద్వారా ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టుకు ముందడుగు పడే అవకాశం ఉందని, ఇది జిల్లాకు అభివృద్ధి తీసుకువస్తుందని అన్నారు. ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, "మీ నమ్మకానికి ఎల్లప్పుడూ నిలబడతాను. ప్రజల కోసం మా పోరాటం మరింత బలంగా కొనసాగుతుంది" అని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.

# రామగుండంలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం



**రామగుండం, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సంజయ్ గాంధీనగర్ సెంటర్లో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. రూ.5 లక్షల వ్యయంతో ఈ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత, సౌకర్యం, పట్టణ గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అల్లూరు గ్రామానికి కూడా హైమాస్ట్ లైట్లు మంజూరు చేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకొని శాశ్వత పరిష్కారాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చెన్నూరులో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**మంచిర్యాల, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చెన్నూరులో కాంగ్రెస్ పార్టీ బలోపేతం వేగంగా కొనసాగుతోంది. కార్మిక గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి నేతృత్వంలో చెన్నూరు క్యాంప్ ఆఫీస్‌లో భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. కొమ్మెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ సత్యానంద్ గౌడ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల ప్రభావంతో గ్రామస్తులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని నేతలు తెలిపారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ విజయం సాధించాలని, సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. క్యాంప్ ఆఫీస్ వద్దకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి చేరికలకు సాక్షులయ్యారు.

# నాగారం డంపింగ్ యార్డ్ పరిశీలించిన ఎమ్మెల్యే



**నిజాంబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇందూర్ అర్బన్ అసెంబ్లీ పరిధిలోని నాగారం డంపింగ్ యార్డ్‌ను ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పరిశీలించారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బయో మైనింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడానికి ప్రత్యేక ద్రావణం పిచికారీ చేసి వాసనలు తగ్గించి, ట్రమ్మెల్ యంత్రాల ద్వారా చెత్తను మూడు భాగాలుగా వేరు చేస్తున్నారు. ఎరువుగా, కట్టడ పనులకు, ఫ్యాక్టరీల ఇంధనంగా ఉపయోగించే విధంగా వర్గీకరిస్తున్నారు. మొత్తం 3,51,500 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేసే ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని అధికారులు వివరించారు. ప్రస్తుతం రెండు యంత్రాలు పనిచేస్తుండగా, మరిన్ని రెండు యంత్రాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఈ చర్యలతో నాగారం డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, శుభ్రమైన ఆరోగ్యకరమైన ఇందూర్ లక్ష్యంగా పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మంచిర్యాలలో నామినేషన్ ప్రక్రియపై కలెక్టర్ సూచనలు

**మంచిర్యాల, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్రంలో జరుగుతున్న రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామపంచాయతీలో ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, నామినేషన్ నుండి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు సమర్పించే పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, గడువు దాటిన తర్వాత నామినేషన్లు స్వీకరించరాదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులు అనర్హుల జాబితా పూర్తి వివరాలతో



రూపొందించాలని, ప్రతి అభ్యర్థి కొత్త బ్యాంకు ఖాతా వివరాలు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, అవసరమైన సిబ్బందిని నియమించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. తరువాత కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణ పనులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, చెన్నూర్ పట్టణంలో ఆరోగ్య కేంద్రం, అమృత్ 2.0, కూరగాయల మార్కెట్ పనులు, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కాపాడాలని, భోజనశాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కడ్తాల్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించాలి

**-కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రాయికంటి బిక్షపతి నామినేషన్ దాఖలు**
**-ముఖ్య అతిథి పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కడ్తాల్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా రాయికంటి బిక్షపతి నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఊరేగింపుగా తీసుకువచ్చిన నామినేషన్ కార్యక్రమం పట్టణంలో ఉత్సవంలా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అభ్యర్థిని ఆశీర్వదించి నామినేషన్ వేయించడం జరిగింది. నామినేషన్ అనంతరం మాట్లాడుతూ కడ్తాల్ అభివృద్ధి కోసం సమర్పణ భావంతో ఐక్యమైత్యంతో పని చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. గ్రామంలో నీటిపారుదల, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను ప్రజలతో కలిసి పరిష్కరించే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కడ్తాల్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం అత్యవసరం అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాల గురించి, ప్రజల కోసం తీసుకుంటున్న నిర్ణయాల గురించి వివరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే గ్రామీణ అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. సర్పంచ్ అభ్యర్థి రాయకంటి బిక్షపతితో పాటు 14 వార్డులకు కూడా నామినేషన్ వెయ్యడం జరిగింది. సర్పంచ్ అభ్యర్థి రాయికంటి బిక్షపతి మాట్లాడుతూ కడ్తాల్ ప్రజల ఆశలు, అవసరాలు నెరవేర్చడానికి నేను ఎప్పుడూ ముందుంటాను. నన్ను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే అభివృద్ధిని ప్రజలు చూస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 వార్డుల జనరల్ అభ్యర్థులు, మహిళల అభ్యర్థులు మరియు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హన్మా నాయక్, సేవాదల్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ వేణు పంతులు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, చెందోజి, సత్యం యాదవ్, జహంగీర్ అలీ, మాలే మల్లేష్, జహంగీర్ బాబా, రామచంద్రనాయక్, బుచ్చయ్య, కృష్ణ, మల్లయ్య, శ్రీను, రమేష్, మూడ రవి, దేవేందర్ గౌడ్, బోస్ రవి, నరేష్ నాయక్, బాను కిరణ్, ఇమ్రాన్ బాబా, కాల వెంకటేష్, మంకీ మహేష్, రాజేందర్ గౌడ్, మోగిల మహేష్, శ్రీకాంత్, మహేష్, నరేష్, సోమరాజు సందీప్, వినీల్ నాయక్, శ్రీను, శ్రీశైలం, లక్ష్మణ్, మల్లేష్, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

**-నాయకులందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.**
**-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**





**దేవరకొండ డిసెంబర్ 02 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని గడియ గౌరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పలు సూచనలు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని అలాగే ప్రతిపక్షాలు అవలంబించే తీరును ప్రజలకు ఎప్పటికప్పుడు తెలుపుతూ చైతన్యంగా ఉండాలని అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి కోసం కట్టుదిట్టంగా పని చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.చింతపల్లి మండలంలోని గోళ్లపల్లి గ్రామానికి మాజీ సర్పంచ్ బి. రంగాచారి గత కొన్ని రోజుల క్రితం బుర్రకథలో అవార్డు వచ్చిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యాదగిరి రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,మండల అధ్యక్షులు నాగభూషణ్, గ్రామ శాఖ అధ్యక్షులు శివ కృష్ణ,మాజీ సర్పంచులు నర్సిరెడ్డి, గిరి, మాజీ ఎంపీటీసీ గుండెమోని కృష్ణయ్య,నాయకులు దోతిరెడ్డి, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో కాంగ్రెస్ సమీక్షా సమావేశం



పెద్దపల్లి, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపు సాధించాలంటే కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కి రంగులు వేసిన సేవా బృందం...




**కల్వకుర్తి, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రం-1 కి రంగులు వేసి కొత్త కళను తీసుకొచ్చారు. చాలా రోజుల నుంచి గోడలు పాతబడి ఉండటంతో సేవా బృందం సభ్యులు కలిసి సొంతంగా రంగులు కొనుగోలు చేసి తామే గోడలకు రంగులు వేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రపర్చారు. స్వచభారత్ లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ యువత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని మన చుట్టూ ఉన్న విద్యాలయాలు కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయబోతున్నాము అని కోరారు. సేవా బృందం సభ్యులు చేసిన పనికి కాలనీ వాసులు, బాలింతలు, విద్యార్థులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సేవా బృందం ఉపాధ్యక్షుడు మనీష్ గౌడ్, జనరల్ సెక్రటరీ లక్ష్మి నర్సింహా,సభ్యులు రోహిత్ శర్మ, అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా బేగం,తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్లు దాఖలు చేసిన బీజేపీ బలపర్చిన అభ్యర్థులు



**ఆమనగల్లు, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు మండలంలోని పోలెపల్లి, సింగంపల్లి, కొత్తకుంట తండా గ్రామ ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా వగ్గు ప్రభాకర్, గుంపెని పోశాలు, కేతావత్ పత్యానాయక్ నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మహా ర్యాలీగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, జైహింద్, సిద్దు, మారం వెంకటేష్, రవి, మత్రు, శంకర్, రాంజా తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో వీధి కుక్కల నియంత్రణ చర్యలు

**తూప్రాన్, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో వీధి కుక్కల స్వైర విహారం వల్ల పట్టణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా మున్సిపల్ కమిషనర్ శ్రీపాతురి గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. ప్రజల ఫిర్యాదుల ఆధారంగా బ్లూ క్రాస్ హైదరాబాద్ బృందం పట్టణంలోని 1, 3, 4, 13, 14, 15వ వార్డుల్లో కుక్కలను పట్టుకుంది.తరువాత వాటిని జనన నియంత్రణ కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ చర్యతో పట్టణ ప్రజలు ఉపశమనం పొందారు.



# రేవా కోటేశ్వరరావు మరణం హిందూ సమాజానికి తీరని లోటు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ




**వరంగల్, డిసెంబర్ 02(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆర్ఎస్ఎస్ సీనియర్ స్వయం సేవకుడు రేవా కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పరమర్శించారు.వన్నాల వెంకటరమణ గురువు రేవా కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు.గురువు మరణ వార్త తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ మంగళవారం వారి ఇంటికి వెళ్లి కోటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు డాక్టర్ నాగానంద్, కేశవ రావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ 65 సంవత్సరాల పాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విస్తరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత సేవాగణకుడు.ఎమర్జెన్సీ కాలంలో చేసిన పోరాటం, రామ జన్మభూమి ఉద్యమంలో కీలక భూమిక పోషించిన రేవా కోటేశ్వరరావు మరణం హిందూ సమాజానికి తీరని లోటు అని అన్నారు.ఈ సందర్భంగా వెంకట రమణ వారి కుమారులులతో తను విద్యార్థిగా ఉన్న శ్రీ గురుకులం, మహేశ్వరంలో రెవ కోటేశ్వరరావు అధ్యాపకుడిగా ఉన్న రోజులు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, కాశీబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత , జిల్లా కోశాధికారి కుచన క్రాంతి, జిల్లా నాయకులు కోట సతీష్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు



**బోడుప్పల్, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డిసెంబర్ 3న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా జరగనుంది. మున్సిపల్ కమిషనర్ ఏ. శైలజ మరియు మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా భవనంలో ఉదయం 11:30 గంటలకు ఈ వేడుకలు నిర్వహించబడతాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ శైలజ విచ్చేయనున్నారు. దివ్యాంగ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని బోడుప్పల్ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఆవుల పాండు యాదవ్, ఉపాధ్యక్షుడు అమరేందర్ పిలుపునిచ్చారు.

# జడ్పిహెచ్ఎస్ కోహెడ పాఠశాలలో మాక్ పోలింగ్



**కోహెడ, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జడ్పిహెచ్ఎస్ కోహెడ పాఠశాలలో డిసెంబర్ 1న మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీమతి తిరుపతి బాయ్ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం. విజయకుమార్, బన్సీలాల్ సహకారంతో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ విధులు, బాధ్యతలు వివరించారు. నిజమైన ఎన్నికలు ఎలా జరుగుతాయో ప్రత్యక్ష అనుభవం కలిగేలా కార్యక్రమం సాగింది.ఈ మాక్ పోలింగ్‌లో సర్పంచ్ పదవికి పోటీ చేసిన విద్యార్థి డీ. కార్తీక్ విజయం సాధించాడు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, రాధా మాధవి, జగదీశ్వర చారి, కొండయ్య, అమర్ సింగ్, ఆర్.డి. చంద్రమోహన్, గణేష్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, రికార్డు అసిస్టెంట్ యాదయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత క్రీడల వైపు అడుగులు వేయాలి

## సోనియా గాంధీ మెమోరియల్ చెస్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



**షాద్‌నగర్, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ యువత క్రీడల వైపు ఆసక్తిగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. చెస్ మాస్టర్ వానరాసి జగన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న జరగనున్న సోనియా గాంధీ మెమోరియల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఎమ్మెల్యే శంకర్ మీడియా ప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల వైపు అడుగులు వేయడం అభినందనీయమని, ఇటువంటి టోర్నమెంట్‌లు ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని అన్నారు. చెస్ క్రీడ మనసుకు మేలు చేసే క్రీడగా, ఆలోచన శక్తిని పెంపొందించేదిగా గుర్తించారు.చెస్ మాస్టర్ వానరాసి జగన్ మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని చెస్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని, యువత క్రీడల అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహాయం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గం అంతటా ఉన్న చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విజేతలకు ట్రోఫీలు, మెమోలు, ప్రశంసపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఖాజా పాషా (కేపీ), గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జిల్లా నాయకులు నర్సింహారెడ్డి, ఖాజా సోహెల్, పూర్ణ, శ్రీనివాస్, దిర్షిణం శంకర్, ఎస్.బి. బాలు, రమేష్, నరేందర్, రియాజ్, షకీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీనేషనల్ కంపెనీల లబ్ధి కోసమే నూతన విత్తన చట్టం - కోదండరెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్కే భవన్‌లో రైతు కమిషన్ ఆధ్వర్యంలో విత్తన చట్టం 2025 ముసాయిదాపై సమీక్ష సమావేశం జరిగింది. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ రంగ నిపుణులు పాల్గొన్నారు.కేంద్రం విడుదల చేసిన సీడ్ బిల్లులో మల్టీనేషనల్ కంపెనీల ప్రయోజనమే కనిపిస్తోందని కోదండరెడ్డి వ్యాఖ్యానించారు. విత్తనం రైతు హక్కు అయినప్పటికీ ప్రస్తుతం కంపెనీల ఆధీనంలోకి వెళ్లిందని, ధరల నియంత్రణ లేకపోవడం, సెల్ఫ్ సర్టిఫికేషన్ ద్వారా విక్రయాలు జరగడం రైతులకు నష్టదాయకమని తెలిపారు. నష్టపరిహారం చెల్లింపులో స్పష్టత లేకపోవడం కూడా పెద్ద సమస్యగా గుర్తించారు.సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రయోజనం చేకూరేలా చట్టం లేదని, నష్టపరిహారం పొందే విధానం స్పష్టంగా లేనందున అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కమిషన్ సభ్యులు భవానీ రెడ్డి, రాములు నాయక్, ఇతర నేతలు మాట్లాడుతూ ఈ చట్టం విదేశీ కంపెనీలకు డోర్లు తెరిచినట్లుందని, నకిలీ విత్తనాలను అరికట్టడంలో స్పష్టత లేకపోవడం రైతులకు ప్రమాదకరమని పేర్కొన్నారు.రైతు సంఘాల నాయకులు తెలంగాణ విత్తనోత్పత్తి కేంద్రంగా ఉన్నందున ఈ చట్టం వల్ల ఇక్కడి రైతులే ఎక్కువ నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే విత్తనం 20 దేశాలకు ఎగుమతి అవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతుల ప్రయోజనాలను కాపాడేలా చట్టం ఉండాలని సూచించారు.హార్టికల్చర్ వీసీ రాజీరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి కోసం యూనివర్సిటీ అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని, నష్టపరిహారం కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడం అవసరమని సూచించారు. రైతులు యాదగిరి, చందర్ రావు వంటి నాయకులు గ్రామీణ రైతులు కేంద్రం వరకు వెళ్లలేరని, పరిహారం చెల్లించే హక్కులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని కోరారు.

# దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి-శంకర్ గౌడ్



**వనపర్తి,డిసెంబర్ 02(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దివ్యాంగులు మానసిక స్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రతిభ గల దివ్యాంగులను సాహితీ కళా వేదిక ప్రతినిధులు స్థానిక బాలభవంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో రాజకీయ సామాజిక ఆర్థిక సాంస్కృతిక పరంగా ఎదగాలని వైకల్యం కేవలం శరీరానికేగాని మనసుకు కాదని అన్నారు. తమ వైకల్యాన్ని ఓడించి జీవితంలో సాధిస్తున్న విజయాలు మిగతావారు స్ఫూర్తిగా తీసుకునే రోజులు వచ్చాయని శంకర్ గౌడ్ అభిప్రాయపడ్డారు.అటు పౌరాణిక చారిత్రక గాధలలో వైకల్యాన్ని అధిగమించి విజయాలను సాధించిన ఎంతో మందిని గూర్చి శంకర్ గౌడ్ గుర్తు చేశారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ చూపిన వారిని కళావేదిక ప్రతినిధులు శాలువా పూలమాల జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో కందూరు నారాయణ రెడ్డి బైరోజు చంద్ర శేఖర్,ఏం ఎ సత్తార్, ఆర్డి యస్ సంస్థ నిర్వాహకులు చిన్నమ్మ థామస్,బండారు శ్రీనివాస్, కంటె నిరంజనయ్య,గంధం నాగరాజు ,రామకృష్ణారెడ్డి బుచ్చిబాబు,భజన రామ్ రెడ్డి, శేఖర్,శివయ్య,మల్లయ్య రామక్రిష్ణ,రత్నమాల,ధరణి ,బాలరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ




**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన సౌజన్యంతో కీ.శే. వొడ్నాల సురేందర్ రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సివిల్ హాస్పిటల్ ఆవరణలో 200 మందికి అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా గోల్డెన్ శాతవాహన అధ్యక్షుడు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు సమయానికి ఆహారం అందించడం వలన జీవితానికి తృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. మా క్లబ్ కుటుంబ సభ్యుల ఇళ్లలో ఏ కార్యమైనా పేదల కడుపు నింపడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు.కార్యక్రమంలో కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, డైరెక్టర్ లయన్ ఉదారం వెంకటస్వామి, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్లు లయన్ రవీందర్ రెడ్డి, లయన్ కృష్ణ, లయన్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంకపల్లి గ్రామంలో బిజెపి అభ్యర్థి నామినేషన్




**వేములవాడ, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వేములవాడ నియోజకవర్గం వేములవాడ అర్బన్ మండలంలోని సంకపల్లి గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బుర్ర శేఖర్ గౌడ్ ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, బిజెపి రాష్ట్ర నాయకుడు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకటేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు జింక అనిల్, బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్, పోచంపల్లి భాను తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ నగర్‌లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల పరిశీలన



**ఆల్విన్ కాలనీ, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో రెండు కోట్ల రూపాయల అంచనావ్యయంతో నిర్మాణం జరుగుతున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొదటి అంతస్తు స్లాబు నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పీజేఆర్ నగర్ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరనుందని, అందరికీ ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్‌ను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో నిర్మిస్తామని తెలిపారు. ఫంక్షన్ హాల్ పేద, మధ్య తరగతి ప్రజలకు, పరిసర ప్రాంత నివాసులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వివాహాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న వేడుకలు, జన్మదినాలు నిర్వహించుకునేందుకు ఇది వేదికగా నిలుస్తుందని అన్నారు. ఫంక్షన్ హాల్‌తో పాటు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ. శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాపై ఆరోపణలు అవాస్తవం -ఆర్డీఓ మాధవి



**అమ్రాబాద్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట మండలం ఐనోలు పై గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, కట్టుకథలేనని ఆర్డిఓ మాధవి స్పష్టం చేశారు. తాను ఎవరి భయపట్టలేదని, అక్రమంగా పట్టా మంజూరు చేయాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు. ఈ భూమి గత 40 సంవత్సరాలుగా గిరిజనులే సాగు చేస్తున్నారని, ఈ విషయమై ఇప్పటికే మూడు సార్లు నోటీసులు జారీ చేసి విచారణ జరిపామని ఆర్డిఓ తెలిపారు.

# మహబూబాబాద్‌లో 'ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్' ప్రారంభం




**మహబూబాబాద్, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆరు వారాలపాటు జరగనున్న "ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్" క్యాంపెయిన్‌లో భాగంగా డిసెంబర్ 2న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ పోస్టర్లు ఆవిష్కరించి విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలు రోజురోజుకు కొత్త పద్ధతులతో పెరుగుతున్నాయని, ప్రతి ఇంటికీ, ప్రతి విద్యార్థికీ, ప్రతి ఉద్యోగికీ సైబర్ జాగ్రత్తలు తప్పనిసరి అని పేర్కొన్నారు. "ఓ చిన్న క్లిక్ ఓ చిన్న నమ్మకం లక్షలు కోట్లు కోల్పోవడానికి దారి తీస్తోంది. తెలియని లింక్స్, కాల్స్, అప్లికేషన్స్ = నేరగాళ్ల వల" అని ప్రజలకు హెచ్చరిక చేశారు. ఆరు వారాలపాటు సాగే ఈ రాష్ట్రవ్యాప్త కార్యక్రమం ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, మహబూబాబాద్ జిల్లా కూడా ఈ డ్రైవ్‌ను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తుందని ఎస్పీ తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కి కాల్ చేసి, ఎన్సీపీఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని, గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే డబ్బు బ్లాక్ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. "మీ జాగ్రత్తే మీ భద్రత" అని ఎస్పీ శబరీష్ స్పష్టంచేశారు. మహబూబాబాద్ పోలీసులు సైబర్ మోసాలకు 'ఫుల్ స్టాప్' పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, గంద్రతి మోహన్, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ కరుణాకర్, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, ఎన్‌సీసీ కాడెట్స్, భరోసా, కళాబృందం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ డే సందర్భంగా అవగాహన సమావేశం

**మహబూబాబాద్, డిసెంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆశ దేను పురస్కరించుకుని జిల్లాలోని ఆశ కార్యకర్తల సేవలను గుర్తిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రత్యేక జూమ్ సమావేశం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆశ వర్కర్ల ప్రాధాన్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ముందుబాటుగా నిలుస్తూ ప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సేవలను చేరవేస్తున్నారని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాల లోపు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఏఎన్సీ చెక్‌అప్స్, రక్తపరీక్షలు, హీమోగ్లోబిన్, బీపీ, అల్ట్రాసౌండ్ వంటి సేవలను సమయానుకూలంగా అందించేందుకు ఆశలు కుటుంబ స్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. జబ్బులు, ప్రమాద సూచనలు, అనీమియా, హై రిస్క్ గర్భధారణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాలో సిజేరియన్ శాతం తగ్గించి సాధారణ ప్రసవాలు



పెంచేందుకు గర్భిణులకు సరైన అవగాహన ఇవ్వాలని తెలిపారు. పీహెచ్సీలు, సిహెచ్సిల్లో డెలివరీ పాయింట్లను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. గ్రామాల్లో 100% టీకాకరణ సాధించేందుకు ఆశలు కృషి చేయాలని, పిల్లల్లో పోషకాహార లోపం రాకుండా రియల్ టైమ్ మానిటరింగ్ చేయాలని సూచించారు. గర్భిణులకు ఐఎఫ్ఏ టాబ్లెట్లు, కాల్షియం, పోషకాహార మార్గదర్శకాలను తప్పనిసరిగా అందించాలని తెలిపారు. బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కోసం 30 ఏళ్లు పైబడిన ప్రతి వ్యక్తికి స్క్రీనింగ్ కార్యక్రమాలను బలోపేతం చేయాలని సూచించారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో శిశువులు, వృద్ధులు, గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వెచ్చని బట్టలు ధరించడం, రాత్రివేళలు బయట తిరగకపోవడం, వేడి ఆహారం తీసుకోవడం వంటి సూచనలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.

ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని రియల్ టైమ్‌లో నమోదు చేయడం, పోర్టల్ డేటా అప్‌డేట్ చేయడం, హౌస్‌హోల్డ్ సర్వే ఖచ్చితత్వం పాటించడం వంటి అంశాల్లో ఆశలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. సారంగం, డా. లక్ష్మీనారయణ, డా. నాగేశ్వర్ రావు, డిప్యూటీ డెమో కే. ప్రసాద్, కే.వి. రాజు, రామకృష్ణ, నిలోహిణ, సౌమిత్, సక్కుబాయి, వైద్య అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నేటి నుండి సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్లు.


## సర్వం సిద్ధం చేసిన అధికారులు.




దూళికట్టలో నామినేషన్లకు సిద్ధమైన ధూళికట్ట క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయం

**ఎలిగేడు, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల సర్పంచులకు 114 వార్డులకు గాను మూడో విడత ఎన్నికలు జరగనున్నందున ఈ నెల 03 న బుధవారం నుండి నామినేషన్లకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎలిగేడు మండలంలో నామినేషన్లు వేసేందుకు ఎలిగేడు, ధూళికట్ట, సుల్తానాపూర్, నర్సాపూర్ గ్రామాలను నాలుగు క్లస్టర్లుగా ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు. ధూళికట్ట క్లస్టర్ పరిధిలో ధూళికట్ట, ముప్పిలితోట, లోక పేట గ్రామాల వారు, ఎలిగేడు క్లస్టర్ పరిధిలో ఎలిగేడు, నారాయణపల్లి, లాలేపల్లి, నర్సాపూర్ క్లస్టర్ పరిధిలో, నర్సాపూర్, శివపల్లి, రాకలదేవ్ పల్లి, రాములపల్లి, సుల్తానాపూర్ క్లస్టర్ పరిధిలో, సుల్తానాపూర్, బురహాన్ మియాపేట గ్రామాల వారు నామినేషన్లు వేసేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా నామినేషన్ల ఒక్క కేంద్రంలో ఆర్వో, ఏ ఆర్ ఓ లు, పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తారని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని ఈనెల ఐదవ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత సమయంలో సద్విని చేసుకోవాలని ఎంపీడీవో భాస్కరరావు కోరారు.

# వెల్దండ గ్రామపంచాయతీలో నామినేషన్ల హెూరు



**వెల్దండ, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల హెూరు నెలకొంది. మొత్తం 14 వార్డులలో వార్డు మెంబర్ పదవికి 43 నామినేషన్లు దాఖలయ్యాయి. అదేవిధంగా సర్పంచ్ పదవికి నలుగురు అభ్యర్థులు పోటీకి నామినేషన్లు సమర్పించారు. ఈ వివరాలను రిటర్నింగ్ అధికారి శ్వేత వెల్లడించారు. గ్రామపంచాయతీ ఎన్నికలపై ప్రజల్లో ఉత్సాహం పెరిగిందని, నామినేషన్ల సంఖ్య దీనికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.

# చుక్కాపూర్‌లో బిఆర్ఎస్ అభ్యర్థిగా మాకం వీరేష్



**తలకొండపల్లి, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన మాకం వీరేష్ మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గత ముప్పై సంవత్సరాలుగా బిజెపి పార్టీలో కొనసాగిన ఆయన, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్, చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ తన జీవితాంతం బిఆర్ఎస్ పార్టీకే అంకితం చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం చుక్కాపూర్ బిఆర్ఎస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు, రైతు కమిటీ అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు



**వెల్దండ, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిలి తిరుపతయ్య మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వెల్దండ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, వై. చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చలి చీమల జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర, మండల యువజన అధ్యక్షుడు జంగిలి యాదగిరి, కుడుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ శేఖర్, జంగిలి ప్రవీణ్, పెద్దయ్య, బాదేపల్లి గోపాల్, గణేష్, జోగు రవికుమార్, కళాకారుడు కర్ణకంటి వెంకటయ్య, తుంగ శ్రీను, మండల బిఆర్ఎస్ యువ నాయకుడు జంగిలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. జంగిలి తిరుపతయ్య చేరికతో వెల్దండ మండలంలో బిఆర్ఎస్ పార్టీ శక్తి మరింత బలపడిందని నాయకులు పేర్కొన్నారు.

## అడవిదేవులపల్లి మండలంలో డిఎస్పి పర్యటన



**అడవిదేవులపల్లి, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎన్నికల సందర్భంగా అడవిదేవులపల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, అడవిదేవులపల్లి ఎస్సై శేఖర్‌తో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ప్రజలతో, గ్రామ పెద్దలతో మాట్లాడిన వారు ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్య పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవడం అందరి బాధ్యత అని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం మరింత క్రమబద్ధంగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సోదరుడి హత్య

### హత్య కేసు చేధించిన పోలీసులు




**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న ఓ వ్యక్తి, తన అన్నను హత్య చేసి దాన్ని రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించి ఇన్సూరెన్స్ డబ్బులు పొందాలని పన్నిన కుట్రను కరీంనగర్ పోలీసులు ఛేదించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కేసులో ప్రధాన నిందితుడితో పాటు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మామిడి నరేష్ (30) వ్యాపారాల్లో, ముఖ్యంగా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి రూ. 25 లక్షలు నష్టపోయాడు. టిప్పర్ వాహనాల ఈఎంఐలు సహా రూ. 1.50 కోట్ల అప్పుల్లో చిక్కుకున్నాడు. ఈ అప్పుల నుంచి బయటపడేందుకు తన అన్న మామిడి వెంకటేష్ (37) పేరుపై రూ. 4.14 కోట్ల విలువైన పలు ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నాడు. అన్న మరణిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని, లోన్ మాఫీ అవుతుందని దురుద్దేశంతో హత్యకు పాల్పడ్డాడు. నరేష్ తన స్నేహితుడు నముండ్ల రాకేశ్, టిప్పర్ డ్రైవర్ మునిగాల ప్రదీప్‌తో కలిసి కుట్ర పన్నాడు. నవంబర్ 29 రాత్రి టిప్పర్ వద్ద జాకీ పెట్టమని అన్నను పంపించి, స్వయంగా వాహనం నడిపి వెంకటేష్‌పై ఎక్కించాడు. అనంతరం ప్రమాదంలా చూపించేందుకు ప్రయత్నించాడు. అయితే నరేష్ అల్లుడు సాయి, టిప్పర్ నడిపింది నరేషే అని తన తండ్రికి చెప్పడంతో కేసు బహిర్గతమైంది. పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి హత్య కుట్ర వీడియో, ఇన్సూరెన్స్ పాలసీలు, బ్యాంకు పాస్‌బుక్స్ స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ విజయకుమార్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్ఐ రాజు, సిబ్బంది కేసును ఛేదించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వీరిని అభినందించారు. నిందితులపై సంబంధిత సెక్షన్లలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. మరిన్ని సాంకేతిక ఆధారాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## వాహనదారులందరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి



**మహబూబాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. పట్టణంలోని పలు చౌరస్తాలలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై, అలాగే మద్యం సేవించి వాహనం నడిపే వారిపై ప్రతిరోజూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి వెల్లడించారు. ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నైపుణ్య విద్య, ఆకర్షణీయ వ్యక్తిత్వాలే ఉజ్వల భవిష్యత్తుకు పునాది

**కరీంనగర్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నైపుణ్యాలతో కూడిన విద్యతో పాటు ఆకర్షణీయమైన వ్యక్తిత్వం కలిగిన యువతకు ఆకాశమే హద్దని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిచ్చెన మెట్ల వలె ఉపయోగపడుతుందని ప్రముఖ కాలమిస్టు, వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో నిర్వహించిన ఎన్‌సిసి సంయుక్త వార్షిక శిక్షణా శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అలవర్చుకున్న యువతకు గమ్యం చేరడం సులభమవుతుందని పేర్కొన్నారు. ప్రతి యువకుడు సద్గుణాలు, మంచి అలవాట్లను కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ యుగంలో సామాజిక మాధ్యమాలు ఏకాగ్రతను భంగపరిచే ప్రమాదం ఉందని, నిర్థిష్ట లక్ష్య సాధనకు క్రమశిక్షణతో కూడిన కృషి అవసరమని ఆయన స్పష్టం చేశారు. చదువుతో పాటు నైపుణ్యాలు, అదనపు విద్యార్హతలు, సాధించిన విజయాలు, సర్వోత్తమ వ్యక్తిత్వం లాంటి లక్షణాలు కలిగిన యువతకు ఆకర్షణీయమైన వేతనంతో కూడిన అవకాశాలు




ఎదురుచూస్తున్నాయని డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. సభాధ్యక్షత వహించిన క్యాంపు కమాండెంట్ కల్నల్ జయంత మాట్లాడుతూ విద్యకు పరిపూర్ణ ఆటిట్యూడ్ తోడైతే ఎలాంటి అవరోధాలు లేకుండా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డిని కమాండింగ్ అధికారి కల్నల్ జయంత ప్రశంసాపత్రంతో సత్కరించారు. కార్యక్రమంలో క్యాంపు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ కృష్ణ, ఎన్‌సిసి అధికారి పి. రాజు, సుబెదార్ మేజర్ సాగర్ సింగ్, హవల్దార్ సూర్యప్రకాశ్, ఏంన్‌ఓలు మహేష్, శ్యామ్, సరిత, శ్రీకళలతో పాటు 500 మంది ఎన్‌సిసి కెడెట్లు పాల్గొన్నారు.

## కవులకు, కళాకారులకు నిలయం ఓరుగల్లు

-తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల వైభవం



**మహబూబాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మూడవ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్‌ను జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో రచయితల వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కవులకు, కళాకారులకు ఉమ్మడి వరంగల్ జిల్లా నిలయమని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా గొప్ప గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. జనవరి 2026, 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు గుంటూరు జిల్లా అమరావతిలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నాయని, ఈ సభలకు మహబూబాబాద్ జిల్లా నుండి సుమారు 150 మంది కవులు, కళాకారులు హాజరుకావడం గర్వకారణమని తెలిపారు. అంతరించిపోతున్న కళలకు జీవం పోయడం, కళాకారులను ఆదరించడం మన సంస్కృతికి ప్రత్యేకత అని, తెలంగాణ సాంప్రదాయాలు ప్రపంచ నలుమూలల చాటి చెప్పే ప్రతి కళాకారుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. రచయితల సంఘం అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ మాట్లాడుతూ, అమరావతిలో జరిగే ఈ మహాసభలకు ఆహ్వానం అందిన రచయితలు, కళాకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రచయితల వేదిక అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ, బాణాల వీరయ్య, నాల్లం శ్రీనివాస్, దైద ఉషారాణి, ఆరింపుల అనురాధ, మిట్టగడుపుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో డబుల్ బెడ్ రూమ్ కాలనీపై బి ఆర్ యస్ నిరసన


**హుస్నాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



హుస్నాబాద్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలను బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి నిరసన చేపట్టారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను పార్టీ నాయకులు కోరారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం, పారిశుద్ధ్యం లేకపోవడం, రాత్రివేళల్లో దీపాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులను ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ యస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని విస్మరించిందని, లబ్ధిదారులు సొంత డబ్బులు పెట్టి పనులు పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పేద ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే ప్రజలు తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి, యూత్ విభాగ పట్టణ అధ్యక్షుడు మేకల వికాస్ యాదవ్, నాయకులు జెరిపోతుల లక్ష్మణ్, సునీతతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ

**హుస్నాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



రేపు హుస్నాబాద్ పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించి బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభ విజయవంతం కావాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తరి పద్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కొనసాగుతోంది. మల్లె చెట్టు చౌరస్తాలో ప్రముఖ సంఘ సేవకుడు, రాష్ట్ర గవర్నర్ చే సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దండు లక్ష్మి, బసవరాజు కన్నయ్య, కాంగ్రెస్ నాయకుడు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కాంగ్రెస్‌పై బిజెపి విమర్శలు



**హుజురాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇల్లందకుంటలో జరిగిన మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చి, వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను పెద్ద బోగస్ డిక్లరేషన్‌గా అభివర్ణిస్తూ, 42 శాతం రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేశారని ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో కేవలం 17 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీ సమాజాన్ని నిరాశపరిచారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, చేతల్లో ఏమీ చూపలేదని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, కేంద్రం నుంచి వచ్చిన నిధులను మాత్రమే ఆధారపడి ఎన్నికలు నిర్వహిస్తోందని విమర్శించారు.
గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు మోదీ ప్రభుత్వం నిధులు అందిస్తోందని, కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, పంచాయతీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

## మానుకోటలో విద్యార్థినులకు ఐడి కార్డుల బహూకరణ



**మానుకోట, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ వాసవి సేవా ట్రస్టు, సత్యసాయి సేవా సమితి సహకారంతో విద్యార్థినులకు ఐడి కార్డులు అందజేయడం జరిగింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐడి కార్డులు అవసరమని ఉపాధ్యాయులు విన్నవించగా, వెంటనే స్పందించి అందజేసినందుకు వాసవి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, సత్యసాయి సేవా సమితి బాధ్యులు ప్రదీప్‌ను ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ సందర్భంగా గర్రెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి చేరాలని, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, వాసవి సేవా ట్రస్ట్ కార్యదర్శి రాము, సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరికలు



**హుస్నాబాద్, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బిజెపిలో చేరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాసరి కృష్ణ, జంగంపల్లి రాంబాబు, బండి నవీన్, జంగంపల్లి శివ, మల్లంపల్లి గ్రామానికి చెందిన గిరిమల రాజు కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు. బిజెపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపడుతున్న పనులు తమను ఆకర్షించాయని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బిజెపి ఎంతో అభివృద్ధి అందిస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, మాజీ సర్పంచ్ కర్నాకంటీ శ్రీశైలం, నూనావత్ మోహన్ నాయక్, గూగులోతు తిరుపతి నాయక్, తీగల చంద్రం, సలేంద్ర తిరుపతి, బత్తిని జీవను, కోమటి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఇటుకల రాజశేఖర్, జన్నారపు విష్ణు, జంగపల్లి యాదగిరి, మిట్టపల్లి కుమార్, జిల్లా కనుకయ్య, దూలం మల్లేశం, మిట్టపల్లి సత్యనారాయణ, తంగళ్ళపల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# జననాల పెంపునకు చైనా తిప్పలు..

### కండోమ్స్ అమ్మకాలపై ట్యాక్స్



**న్యూఢిల్లీ, -డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చైనా జననాల రేటు ను పెంచేందుకు అనేక చర్యలు చేపడుతోంది. పిల్లలను కనడాన్ని ప్రోత్సహిస్తూ ఇప్పటికే అనేక పథకాలను అమలు చేస్తోంది. తాజాగా కండోమ్ సహా గర్భనిరోధక సాధనాలు ఔషధాలపై పన్నులు బాదాలని నిర్ణయించింది. జనాభా పెంపునకు సంబంధించి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం గత మూడు దశాబ్దాల్లో ఇదే తొలిసారి. కొత్తగా సవరించిన విలువ ఆధారిత పన్ను చట్టం ప్రకారం.. గర్భనిరోధక సాధనాలు సహా పలు వస్తువులపై 13 శాతం పన్ను విధించనున్నారు. కుటుంబ నియంత్రణ కఠినంగా అమలు చేసిన 1993 నుంచి వీటిపై పన్ను మినహాయింపు కొనసాగుతోంది. తాజాగా దీనిని ఎత్తివేసేందుకు చైనా సిద్ధమైంది. అదే సమయంలో పిల్లల సంరక్షణ సేవలు, వృద్ధుల సంరక్షణ, వికలాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలపై పన్ను మినహాయింపు ఇవ్వనుంది. తద్వారా కాబోయే తల్లిదండ్రులకు పన్ను ఊరట కలిగించాలని చైనా ప్రభుత్వం ఉద్దేశంగా తెలుస్తోంది. వచ్చే జనవరి నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నట్లు సమాచారం. వీటితోపాటు పిల్లల సంరక్షణకు నగదు ప్రోత్సాహకాలు అందించడం, పితృత్వ, ప్రసూతి సెలవులను పెంచడం, గర్భస్రావాలను తగ్గించడం వంటి చర్యలనూ చేపడుతోంది.

# ఆండ్రాయిడ్ స్మార్ట్ మొబైల్స్‌ను బ్యాన్ చేసిన ఆర్మీ..

### ఇకపై ఐఫోన్స్‌నే వాడాలని ఆదేశాలు..




**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేసేందుకు ఇజ్రాయెల్ రక్షణ దళాలు కీలక నిర్ణయం తీసుకున్నది. లెఫ్టినెంట్ కల్నల్ అంతకంటే ఎక్కువ స్థాయి సీనియర్ అధికారులు ఇకపై అధికారిక కమ్యూనికేషన్స్ కోసం కేవలం ఐఫోన్స్‌ను మాత్రమే ఉపయోగించాలని ఆదేశించారు. భద్రతా కారణాల నేపథ్యంలో ఆండ్రాయిడ్ ఫోన్స్‌ను పూర్తిగా నిషేధించారు. అనేక ఉల్లంఘనలు, సైన్యంలో సైబర్ గూఢచౌర్యం కార్యకలాపాలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఆండ్రాయిడ్ డివైజెస్‌లో సైబర్ దాడులు పెరుగుతున్నట్లుగా ఇజ్రాయెల్ ఆర్మీ రేడియో, జెరూసలేం పోస్ట్ తెలిపాయి. ఇటీవలి సంవత్సరాల్లో సైనికులు, అధికారులను లక్ష్యంగా చేసుకుని అనేక హనీపాట్ దాడులు గుర్తించారు. సున్నితమైన డేటాను దొంగిలించడానికి ఫోన్లలో మాల్వేర్‌ను ఇంజెక్ట్ చేయడానికి నకిలీ ప్రొఫైల్‌లను ఉపయోగించారు. కొత్త మార్గదర్శకాలు ఐఫోన్‌లను మాత్రమే సైనిక ప్రయోజనాల కోసం ఉపయోగించనున్నారు. ఆపరేషనల్, కమాండ్ సంబంధిత కార్యకలాపాల కోసం ఆండ్రాయిడ్ ఫోన్స్‌ను అనుమతించరు. ఇకపై ఆండ్రాయిడ్ పరికరాలు వ్యక్తిగత ఉపయోగానికి మాత్రమే అనుమతి ఉంటుంది. గూగుల్ ఇటీవల తన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్ యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ భద్రతా జాబితాలో చేర్చిందని పేర్కొన్న తర్వాతే.. ఈ నిర్ణయం వెలుగులోకి వచ్చింది. పిక్సెల్ అత్యాధునిక భద్రతా వ్యవస్థను కలిగి ఉందని గూగుల్ తెలిపింది. కానీ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్.. ఐఫోన్ మూసివేసినా, నియంత్రిత పర్యావరణ వ్యవస్థ సురక్షితమని గుర్తించింది. నివేదికల ప్రకారం.. ఐడీఎఫ్ సంవత్సరాలుగా పలు సంవత్సరాలుగా అంతర్గత సెక్యూరిటీపై పలు ట్రయల్స్ నిర్వహించింది. ఈ ట్రయల్స్‌లో ఆండ్రాయిడ్ డివైజెస్‌లో లోపాలు ఉన్నట్లుగా తేలింది.

# ఇమ్రాన్ పరిస్థితిపై ఆందోళన

### రోడ్డుపైకి వచ్చిన పార్టీ కార్యకర్తలు
### రావల్పిండిలో ఆందోళనలు..నిషేధాజ్ఞలు అమలు



**లాహోర్, న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతి చెందినట్లు వస్తోన్న వార్తల నేపథ్యంలో పాక్‌లో ప్రజాందోళన మిన్నంటింది. ఇమ్రాన్ ఖాన్‌ను ఎందుకు దాస్తున్నారంటూ ప్రజలు రోడ్డెక్కింది ఆందోళనకు దిగారు. దీంతో రావల్పిండిలో తీవ్ర ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి. అయితే ఇమ్రాన్ మృతిని ఆ దేశ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్‌ఖాన్‌ను చూసేందుకు ఆయన కుటుంబసభ్యులను అనుమతించకపోవడం, అతని ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంగళవారం మాజీ ప్రధానికి అనుకూలంగా భారీ ర్యాలీకి రంగం సిద్ధం చేశారు. ఆందోళనకారులను అడ్డుకొనేందుకు ప్రభుత్వం రావల్పిండిలో సెక్షన్ 144 విధించింది. ప్రజా భద్రత దృష్ట్యా బుధవారం వరకు అన్ని బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని గ్రూపులు రావల్పిండిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ వెల్లడించింది. ఈ పరిణామాల వేళ ఇమ్రాన్‌ఖాన్ కుమారులు ఖాసీం, సులేమాన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ తండ్రి విషయంలో ఏదో జరగకూడనిది జరిగినట్లు అనుమానం వ్యక్తంచేశారు. ఆయన సురక్షితంగా ఉన్నారా, లేదా? ఆరోగ్యంగా ఉన్నారా, మరణించారా అనే విషయాలు వెల్లడించకుండా జైలు అధికారులు తమను మానసికంగా హింసిస్తున్నారన్నారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. తమ తండ్రిని చూసేందుకు అనుమతించట్లేదన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై తమకు ఎలాంటి సమాచారం అందట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత నెలన్నర రోజుల నుంచి ఆయనను ఎవరూ కలవకుండా 'డెత్ సెల్'లో ఒంటరిగా నిర్బంధించినట్లు వస్తున్న వార్తలు తమను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఆయన మృతి చెందినట్లు సోషల్‌మీడియాలో ఒక్కసారిగా వదంతులు తెర పైకి వచ్చాయి. బలూచిస్థాన్ రెబల్స్‌కు చెందిన 'ఎక్స్' ఖాతాలో దీనికి సంబంధించిన పోస్ట్ చేసింది. పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసీమ్ మునీర్, నిఘా విభాగం ఐఎస్ఐ కలిసి ఆయన్ని హతమార్చినట్లు వార్తలు వస్తున్నాయని రాసుకొచ్చింది. అలాగే పలు మీడియా సంస్థలు కూడా దీనికి సంబంధించి వార్తలను ప్రచురించినట్లు సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ సోదరీమణులు ఇటీవల జైలు వద్దకువెళ్లి ఆయనను కలిసేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అందుకు అనుమతించకుండా.. తమపై విచక్షణారహితంగా దాడి చేశారని వారు వాపోయారు. దీంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు.

# టీనేజర్లకు భవిష్యత్‌ను గెలిచే ఏడు నైపుణ్యాలు

**మార్కులకు అతీతంగా మనిషిని మనిషిగా నిలబెట్టేవి!**

సాంకేతిక విప్లవం వేగంగా దూసుకుపోతోంది.
సోషల్ మీడియా వలలో కౌమారదశ మరింత చిక్కుకుపోతోంది.
మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదు
భావాలు అర్థం చేసుకునే తెలివి
సమయాన్ని సద్వినియోగం చేసుకునే జ్ఞానం
తొలగిపోని నైపుణ్యాల సమాహారమే
భవిష్యత్తుకు బాసట.

టీనేజ్ నుంచే అలవాటు చేసుకుంటే
జీవితాన్ని గెలిపించే ఏడు కీలకమైన స్కిల్స్ ఇవే

**భావోద్వేగ మేధస్సు**

కౌమారంలో భావాలు అల్లకల్లోలంగా మారుతాయి.
తమ భావాలను అర్థం చేసుకోవడం,
ఇతరుల మనసును గౌరవించడం
బంధాల బలోపేతానికి పునాది.
ఈక్యూ ఉన్న యువత
సంబంధాల్ని నిలబెట్టుకుంటారు
వివాదాలను శాంతివంతంగా పరిష్కరించుకుంటారు.

**సమయ నిర్వహణ**

ఫోన్ నోటిఫికేషన్లు రీల్స్
డిస్ట్రాక్షన్స్‌కి కొదవే లేదు!
సమయం చేతిలో నుంచి జారిపోకుండా
ప్లానింగ్ నేర్చుకున్న వారి ముందే సక్సెస్ వంగిపోతుంది.
లక్ష్యాలు చేరువవుతాయి.
ఒత్తిడికి తలొగ్గరు.

**విమర్శనాత్మక ఆలోచన**

సమాచారం సులభమైంది
కానీ సత్యం గందరగోళం అయ్యింది.
నమ్మకముందు ప్రశ్నించే అలవాటు
జీవితంలో సరైన నిర్ణయాలకు దారి చూపుతుంది.
పరిశీలనవిశ్లేషణనిర్ణయం
ఇదే విజేతల మంత్రం.

**ప్రతిఘటన ఃఅనుకూలత**

ఓటమి ఎప్పుడూ ముగింపు కాదు.
అది తిరుగు ప్రయాణానికి తొలి అడుగు.
జీవితం విసిరే సవాళ్లను
తట్టుకుని నిలబడే ధైర్యం
మార్పును అంగీకరించే సానుకూలతు
మానసిక శక్తిని పదునుపెడతాయి.

**కమ్యూనికేషన్ నైపుణ్యం**

చెప్పడం మాత్రమే కాదు
వినడం కూడా కళే!
మనసును స్పష్టంగా వ్యక్తీకరించడం,
సంబంధాలను విలువగా చూసుకోవడం
ఉద్యోగం, సమాజం, బంధాలు
ప్రతిచోటా ముందంజలో నిలబెడతాయి.

**స్వీయ నియంత్రణ**

తాత్కాలిక ఆకర్షణలకు దూరంగా
దీర్ఘకాల లక్ష్యాలపై దృష్టి
సెల్ఫ్ డిసిప్లిన్ ఉన్న యువతకు
అడ్డంకులు అడ్డుగోడలు కావు.
తమ కలల దారిలో
అచంచలంగా నడుస్తారు.

**ఆర్థిక సాక్షరత**

డబ్బు విలువ తెలిసినవారే
ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఆస్వాదించగలరు.
సేవింగ్ ఖర్చు పెట్టుబడి
ఈ మూడు నేర్చుకున్న కౌమారదశ
భవిష్యత్తులో ఇబ్బందులకు అతీతం.

టీనేజ్ అనేది అలవాట్లను నిర్మించే దశ.
కనకట్టని భవిష్యత్తును
దృఢంగా తీర్చిదిద్దే అవకాశం.

పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా
జీవితం నేర్పే నైపుణ్యాలను అలవరచుకుంటే
కేవలం ఇంజనీర్లు, డాక్టర్లు కాదు
సంపూర్ణమైన మనుషులుగా ఎదిగే తరం అవుతారు!

**వ్యాసకర్త**

చెరుకు జంగయ్య గౌడ్
సామాజిక కార్యకర్త

